1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health   Best for Readers   THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 168 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 06 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 168 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 06 May 2025 PAGES : 8 PRICE : 3/-


## వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి

కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ. 1.50 లక్షల కోట్ల అప్పు చేసిందన్న బొత్స

అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్ రెండు కళ్లుగా చూశారని కితాబు

మూడు టీవీ ఛానళ్లు, పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 5)

గత ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణుడి చావుకు వంద కారణాలు ఉన్నట్టుగా... వైసీపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ఈరోజు వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొత్స, గుడివాడ్ అమర్ నాథ్, ధర్మశ్రీ, బూడి ముత్యాల నాయుడు, -మిగతా 2లో

## రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

వైసీపీకి బాలకృష్ణ మాస్ వార్నింగ్

టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని బాలయ్య హెచ్చరిక

ఏడాదిలోపే నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని వెల్లడి

టీడీపీ జవాబుదారీతనంతో పనిచేస్తుందని వ్యాఖ్య




(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 5)

రాయలసీమ గడ్డ తన అడ్డా అని... సీమ జోలికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వచ్చినా సహించేది లేదని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైసీపీ నేతలను తీవ్రంగా హెచ్చరించారు. ఈరోజు హిందూ పురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ -మిగతా 2లో

## ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో

ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

ఏప్రిల్ 22 పహల్గామ్ దాడి అనంతరం భద్రతా పరిస్థితి, సైనిక సన్నద్ధతపై చర్చ

పశ్చిమ సరిహద్దుల్లో తాజా పరిస్థితిని ప్రధానికి వివరించిన రక్షణ కార్యదర్శి

పాకిస్తాన్ నుంచి కొనసాగుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలు

ఇప్పటికే పాక్‌పై పలు దౌత్యపరమైన చర్యలు చేపట్టిన భారత్



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 5)

పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకుంటున్న ప్రతిస్పందన చర్యలు, సైనిక సన్నద్ధతపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా భద్రతా పరిస్థితి, ముఖ్యంగా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక పరమైన ఏర్పాట్ల గురించి రక్షణ కార్యదర్శి ప్రధానికి వివరించినట్లు సమాచారం. ఒకేసారి బహుళ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలు, రక్షణ సరఫరాలకు అంతరాయం కలగకుండా చూసే చర్యలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత వారం రోజులుగా ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశం జరిగిన రోజే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ -మిగతా 2లో

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఫ్లైడర్ తో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ

ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో యువతకు నైపుణ్య శిక్షణ

రాష్ట్రవ్యాప్తంగా 20 అత్యాధునిక ట్రైనింగ్ ల్యాబ్ ల ఏర్పాటు

సుమారు 9 వేల మందికి ప్రపంచస్థాయి శిక్షణ, ప్లేస్‌మెంట్ సపోర్ట్

మంగళగిరిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 5)

ఆంధ్రప్రదేశ్ యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో పెరుగుతున్న అవకాశాలను -మిగతా 2లో

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారు

వర్షాలపై సమాచారం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్న మాజీ సీఎం

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పరామర్శించాలని పార్టీ నేతలకు సూచన

రైతులకు పరిహారం చెల్లించాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 5)

ఆంధ్రప్రదేశ్ లో కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో చేతికి వచ్చిన పంట నీటిపాలైందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పండ్ల తోటలకూ తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారని మండిపడ్డారు. -మిగతా 2లో



## భారత 'యాపిల్' ఇక అమెరికాకే..



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 5)

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా ఆ దేశ మార్కెట్‌ను భారత్ తయారీ యాపిల్ ఫోన్లు ఆక్రమించనున్నాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికం నాటికి భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీల నుంచి కనీసం 12 -14 బిలియన్ డాలర్ల ఫోన్లను అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ త్రైమాసికం తర్వాత కూడా ఇదే స్థాయిలో ఎగుమతులు చేయగలిగితే 2026 ఆర్థిక సంవత్సరానికి 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్ ఎగుమతి చేసినట్లు అవుతుంది. మన దేశంలో తయారయ్యే 100 యాపిల్ ఫోన్లలో 80 ఫోన్లు అమెరికాకే చేరనున్నాయి. "2024లో జూన్ త్రైమాసికంలో దాదాపు 1.1 కోట్ల ఐఫోన్లు విక్రయించాం. అంటే సగటున ఒక దాని ధర 1,100 డాలర్లు అనుకొన్నా.. దాని విలువ 12.1 బిలియన్ డాలర్లు. వాస్తవానికి యాపిల్ అతి తక్కువ విక్రయాలు జరిపింది ఆ త్రైమాసికంలోనే. అంటే ఈసారి 12 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విక్రయించొచ్చు. ఇక భారత మార్కెట్లో ఈ ఫోన్ల డిమాండ్ చాలా వేగంగా పెరుగుతోంది" అని ఓ నిపుణుడు వెల్లడించాడు. ఇటీవల కంపెనీ సీఈవో టిమ్ కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదే ఐపాడ్స్, మ్యాక్‌బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాం నుంచి దిగుమతి చేసుకొంటామన్నారు. గతంలో భారత్‌లో తయారుచేసిన ఐఫోన్లు యూకే, తుర్కియే, జపాన్ వంటి మార్కెట్లకు వెళ్లేవి. కానీ, వాటిని ఇప్పుడు రీరూట్ చేశారు. ఇప్పుడు ఎగుమతుల డిమాండ్‌ను అందుకోవాలంటే యాపిల్ భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 22 బిలియన్ డాలర్ల నుంచి గణనీయంగా పెంచాల్సి ఉంటుంది. ఇప్పటికే భారత్‌లోని దాని -మిగతా 2లో

## పాకిస్థాన్‌కు నిధులు ఆపేయండి

### ఏడీబీకి భారత్ విజ్ఞప్తి

పాకిస్థాన్‌పై దౌత్య ఒత్తిడి పెంచిన భారత్

పాకిస్తాన్‌కు ఏడీబీ ఆర్థిక సహాయం నిలిపివేయాలన్న భారత్

ఏడీబీ చీఫ్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్చలు

ఇటలీ, ఇతర యూరప్ దేశాలతోనూ సంప్రదింపులు జరుపుతున్న భారత్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 5)

పహల్గామ్ మారణకాండ నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన చర్యలను భారత్ ముమ్మరం చేసింది. పాక్‌కు అందుతున్న అంతర్జాతీయ ఆర్థిక సహాయాన్ని నిలిపివేయించే దిశగా భారత కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, పాకిస్థాన్‌కు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ని కోరింది. -మిగతా 2లో

## కశ్మీర్ లో పర్యాటకుల భద్రత కోరుతూ పిటిషన్...



పబ్లిసిటీ కోసమే అంటూ కొట్టివేసిన సుప్రీంకోర్టు

పర్యాటకుల భద్రతపై పిల్...

సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి

ఇలాంటి పిటిషన్లతో భద్రతా బలగాల స్థైర్యం దెబ్బతింటుందని వ్యాఖ్య

ఉగ్ర దాడుల దర్యాప్తులో న్యాయవ్యవస్థకు నైపుణ్యం ఉండదని స్పష్టీకరణ

బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిటిషనర్‌కు సూచన

2

## ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై పవన్ ఆందోళన

సమస్య పరిష్కారానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చర్చలు జరపాలని సూచన

మోదీ, చంద్రబాబుతో కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 5)

బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.

**ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని -మిగతా 2లో

## కీడు తలపెడితే తాట తీస్తాం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 5)



దేశానికి కీడు తలపెట్టాలని చూసేవారి తాట తీయడంలో సైనిక బలగాలతో కలిసి పనిచేయడం, దేశ సరిహద్దుల్ని కాపాడుకోవడం తన కర్తవ్యమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్రమోదీ గురించి ప్రజలకు బాగా తెలుసునని.. ఆయన పనితీరు, కట్టుబాటు, జీవితంలో రిస్కు తీసుకునే విధానంపైనా వారికి అవగాహన ఉందని చెప్పారు. ఆదివారం దిల్లీలో 'సనాతన్ సంస్కృతి జాగరణ్ మహోత్సవ్'ను ఉద్దేశించి రాజ్‌నాథ్ ప్రసంగించారు. ప్రజలు కోరుకున్నవన్నీ మోదీ నేతృత్వంలో తప్పకుండా జరిగి తీరుతాయని చెప్పారు. అంతకు మించి దానిపై వివరించలేదు. సాధువులు, ఆధ్యాత్మిక గురువులు మన దేశ ఆత్మను కాపాడేందుకు 'జీవనభూమి'లో పోరాడుతుంటే సైనికులు రణభూమిలో పోరాడతారని చెప్పారు. సైనిక బలగాల్లోనే కాకుండా సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాల్లో దేశశక్తి దాగి ఉందన్నారు.

## మొదటిపేజీ తరువాయి

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారు

వర్షాలపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదని, రైతులను గాలికి వదిలేసిందని విమర్శించారు. ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఖరీఫ్‌లో వాతావరణం అనుకూలించక అంతంత మాత్రంగానే దిగుబడి రాగా.. గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోయారని, ఇప్పుడు చేతికి వచ్చిన పంట నీటిపాలవడంతో నష్టాల్లో కూరుకుపోయారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై వైసీపీ నేతలతో జగన్ తాడేపల్లి నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించాలని పార్టీ నేతలకు సూచించారు. పరిహారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్ నిర్ణయించారు.

## వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి

కన్నబాబు, వరుదు కల్యాణి, శోభ హైమావతి, బొడ్డేడ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ. 1.50 లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. మళ్లీ పెళ్లి అన్నట్టుగా అమరావతి పనులకు పునఃప్రారంభం చేశారని ఎద్దేవా చేశారు. అమరావతికి వచ్చిన మోదీ ఏం ఇచ్చారని ప్రశ్నించారు. కూటమి నేతల ప్రచార పిచ్చితో సింహాచలం ఆలయం వద్ద ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయని అన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వం హత్యలేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా జగన్ చూశారని బొత్స అన్నారు. చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి 11 నెలల పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని అన్నారు. రాష్ట్రానికి ఏం మేలు జరిగిందో ప్రజలు గమనించాలని చెప్పారు. మూడు టీవీ ఛానళ్లు, మూడు పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు.

## రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

నేతలకు ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు.తన పర్యటనలో భాగంగా హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు హిందూపురం రెండో పుట్టినిల్లు లాంటిదని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించినట్లు బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.136 కోట్లతో సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలోనే మున్సిపాలిటీ పరిధిలో అధునాతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

1984లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో తూముకుంట వద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశారని, ఆ విషయాన్ని హిందూపురం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. వీలైతే అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని... విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ష్నైడర్ తో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ

అందిపుచ్చుకునేలా నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా, ప్రఖ్యాత సంస్థ ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో ఈ ఒప్పందం కార్యరూపం దాల్చింది.ఈ ఒప్పందం ద్వారా, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 2027 మార్చి మధ్య కాలంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్ఏసి శిక్షణా కేంద్రాల్లో మొత్తం 20 అత్యాధునిక ట్రైనింగ్ ల్యాబ్ లను ష్నైడర్ ఎలక్ట్రిక్ ఏర్పాటు చేయనుంది. ఈ ల్యాబ్ లలో ఆధునిక విద్యుత్ వ్యవస్థలు, సౌరశక్తి పరికరాలు, పారిశ్రామిక ఆటోమేషన్ టెక్నాలజీ వంటివి అందుబాటులో ఉంటాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో సుమారు 9 వేల మంది యువతకు ఈ కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ శిక్షణా సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ దాదాపు రూ. 5 కోట్ల మేర పెట్టుబడి పెట్టనుంది. అంతేకాకుండా, శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలోనూ (ప్లేస్‌మెంట్) ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుంది.మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి మేరకు, రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో మంగళగిరిలో 'ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేసేందుకు కంపెనీ అంగీకారం తెలిపినట్లు సమాచారం. దీంతోపాటు, అనంతపురంలో ఒక రీసెర్చ్ సెంటర్, అల్లూరి సీతారామరాజు జిల్లాలో విద్యుత్ వినియోగాన్ని ఆధునికీకరించే 'మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్' పైలెట్ ప్రాజెక్టును కూడా ష్నైడర్ చేపట్టనుంది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఏపీఎస్ఎస్‌డీసీ తన వంతుగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. అలాగే, శిక్షణ కార్యక్రమాల ప్రాముఖ్యత గురించి విద్యార్థుల్లో అవగాహన పెంచి, వారిని భాగస్వాములను చేస్తుంది. ఈ శిక్షణ కోసం 4 న్యాక్ సెంటర్లు (అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్-పి.ఎం. లంక, చిత్తూరు), 9 ప్రభుత్వ ఐటీఐలు (అరకు, రాజమండ్రి (మహిళలు), నర్సీపట్నం, నూజివీడు, ఒంగోలు (బాలురు), ఎ.ఎస్. పేట, కార్వేటినగరం (మహిళలు), కడప (మైనారిటీలు), శ్రీశైలం), 7 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు (శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు) ఎంపికయ్యాయి.

# కశ్మీర్ లో పర్యాటకుల భద్రత కోరుతూ పిటిషన్...

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 5)

జమ్మూకశ్మీర్ లో విహారయాత్రకు వచ్చే పర్యాటకులకు ఉగ్రవాద దాడుల నుంచి భద్రత కల్పించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కేవలం ప్రచారం కోసమే దాఖలు చేసిన పిటిషన్ అని, ఇందులో నిజమైన ప్రజా ప్రయోజనం ఏమాత్రం లేదని సర్వోన్నత న్యాయస్థానం నేడు వ్యాఖ్యానించింది. ఇలాంటి పిటిషన్లు భద్రతా దళాల స్థైర్యాన్ని దెబ్బతీస్తాయని హితవు పలికింది.జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్, న్యాయవాది అయిన విశాల్ తివారీని ఉద్దేశించి ధర్మాసనం తీవ్ర స్వరంతో స్పందించింది. "ఇలాంటి పిల్ ఎందుకు దాఖలు చేశారు? మీ అసలు ఉద్దేశం ఏమిటి? ఈ అంశంలో ఉన్న సున్నితత్వం మీకు అర్థం కావడం లేదా? ఈ పిటిషన్ దాఖలు చేసినందుకు మీకు భారీ జరిమానా విధించాల్సి వస్తుందని మేము భావిస్తున్నాము" అని జస్టిస్ సూర్య కాంత్ వ్యాఖ్యానించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ, జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారని, అందుకే వారి భద్రత కోసం ఆదేశాలు కోరుతున్నానని తెలిపారు.అయితే, ధర్మాసనం పిటిషనర్ వాదనతో ఏకీభవించలేదు. "పిటిషనర్ ఒకదాని తర్వాత ఒకటిగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేస్తున్నారని, వీటి వెనుక అసలు ప్రజా ప్రయోజనం కంటే ప్రచార ఆర్భాటమే ప్రధానంగా కనిపిస్తోందని" తమ ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడిపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో న్యాయ విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను కూడా సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కూడా న్యాయస్థానం ఇలాంటి వ్యాజ్యాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. "ఇలాంటి పిల్‌లు దాఖలు చేసే ముందు బాధ్యతాయుతంగా వ్యవహరించండి. దేశం పట్ల మీకు కూడా కొంత బాధ్యత ఉంటుంది. ఈ విధంగా మీరు భద్రతా దళాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? ఉగ్రవాద దాడుల దర్యాప్తులో మాకు ఎప్పటి నుంచి నైపుణ్యం వచ్చింది? దళాల స్థైర్యాన్ని దెబ్బతీసే ఇలాంటి పిల్‌లు దాఖలు చేయవద్దు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులు ఉగ్రవాద కేసుల దర్యాప్తులో నిపుణులు కారని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు బాధ్యత అవసరమని కోర్టు నొక్కి చెప్పింది.

## ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ పునరుద్ఘాటించింది.ఇదిలావుండగా, నియంత్రణ రేఖవెంబడి పాకిస్తాన్ గత 11 రోజులుగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. గత రాత్రి కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సహా పలు ప్రాంతాల్లో పాక్ దళాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయని భారత సైన్యం పేర్కొంది.

## పాకిస్థాన్‌కు నిధులు ఆపేయండి

ఇటీవల జరిగిన ఒక సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ఏడీబీ అధిపతి మసటో కండాతో నేరుగా ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్‌కు ఆర్థిక సహకారం కొనసాగించవద్దని ఆమె స్పష్టంగా విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఈ అంశంపై నిర్మలా సీతారామన్ ఇదివరకే ఇటలీ ఆర్థిక మంత్రితో చర్చలు జరిపారని, పలు ఇతర యూరోపియన్ దేశాలతో కూడా సంప్రదింపులు కొనసాగిస్తున్నారని ఆ వర్గాలు పేర్కొన్నాయి.అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్‌లో పాకిస్తాన్‌ను చేర్చేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. దీంతో పాటు, ఇస్లామాబాద్‌కు వివిధ బహుళపాక్షిక సంస్థల నుంచి అందుతున్న నిధుల ప్రవాహంపై సమీక్ష జరపాలని భారత్ అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఈ దౌత్యపరమైన చర్యల ద్వారా, ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌ను ఆర్థికంగా కట్టడి చేయాలనేది భారత్ ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.

## భారత 'యాపిల్' ఇక అమెరికాకే..

భాగస్వాములు అదే పనిలో ఉన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిన హోసుర్ కొత్త ఫ్యాక్టరీ ఇప్పటికే పనిచేయడం మొదలుపెట్టింది. ఇక్కడ పాత తరం ఐఫోన్లను అసెంబ్లింగ్ చేస్తున్నారు. ఇక ఫాక్స్‌కాన్ న్యూబెంగళూరు ఫ్యాక్టరీని 2.8 బిలియన్ డాలర్లతో ఏర్పాటుచేసింది. చైనా బయట ఉన్న అతిపెద్ద ఐఫోన్ తయారీ కేంద్రం ఇది. త్వరలోనే పని మొదలుపెట్టవచ్చని భావిస్తున్నారు.గతేడాది భారత్ 4-4.5 కోట్ల ఐఫోన్లను తయారుచేసింది. ఇవి ప్రపంచవ్యాప్తంగా మొత్తం విక్రయాల్లో 20శాతం వరకు ఉంటాయి. ఇక్కడ చేసిన వాటిల్లో 1.5 కోట్ల వరకు అమెరికాకు, 1.3 కోట్లు ఇతర విదేశీ మార్కెట్లకు, 1.2 కోట్ల ఫోన్లు దేశీయ మార్కెట్లో విక్రయించింది. ఇక ఎస్అండ్‌పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అంచనాల ప్రకారం మార్చి నెలలో భారత్‌లో తయారైన ఐఫోన్లలో 98శాతం అమెరికాకు చేరుకొన్నాయి. వీటి సంఖ్య 31 లక్షల వరకు ఉంటుంది. అదే ఫిబ్రవరిలో 84శాతం అగ్రరాజ్య మార్కెట్‌కు వెళ్లాయి.

## ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# డాక్టర్ రామకోటయ్యకు అరుదైన పురస్కారం







(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 5)

రోటి క్లబ్ ఆఫ్ మాచర్ల కు చెందిన గౌరవనీయ డాక్టర్ కొండవీటి రామకోటయ్య గత 25 సంవత్సరాలుగా సాహసోపేతంగా నాటు పడవల ద్వారా ప్రయాణించి, అటవీ మార్గము ద్వారా నాగార్జునసాగర్ మరియు శ్రీశైలం ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో నివసిస్తూ ఉన్న, వలస ప్రాంతాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు చెందిన చిన్నారులకు, పోలియో డ్రాప్స్ వేస్తూ, పోలియో రహిత ప్రపంచం కోసం యోధుడిగా పనిచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని రోటరీ ఇంటర్నేషనల్ ప్రత్యేక గుర్తింపు ద్వారా" రీజినల్ సర్వీస్ అవార్డు ఫర్ పల్స్ పోలియో ఫ్రీ 24 -25 "ను గత రాత్రి డాక్టర్ వెలగపూడి లక్ష్మణ్ దత్తు ఔటర్ ఆడిటోరియం నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి చేతులు మీదుగా అందించడం జరిగింది. రామ కోటయ్య తో పాటుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదిమంది బృంద సభ్యులను కూడా ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. పాస్ట్ డిస్టిక్ గవర్నర్ కేపీ రంగారావు , కెసిపి 1 యూనిట్ హెడ్ వి.వి.రమణ , డిస్ట్రిక్ట్ అవార్డు కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణు బాబు , అసిస్టెంట్ గవర్నర్ సుమిత్ర కుమార్, ప్రెసిడెంట్ కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్లు ఇక్కుర్తి శంకర్, తిర్లిక శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఆర్గనైజర్ పఠాన్ నాగూర్ వలి, రోటరీ సభ్యులు, సన్నిహితులు, వివిధ సేవా సంస్థల అధ్యక్షులు, సభ్యులు,కెసిపి యూనియన్ నాయకులు, కెసిపి హెచ్.ఆర్.ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## మండల తెలుగు యువత అధ్యక్షుడిగా మేడికొండ రామారావు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే 5)

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు రోడ్ లో గల షీలా స్కూల్ నందు సోమవారం పుల్లలచెరువు మండలంలోని అన్ని గ్రామాల, గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, పుల్లల చెరువు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య అందరి అభిప్రాయంతో పుల్లలచెరువు మండల తెలుగు యువత అధ్యక్షునిగా మేడికొండ రామారావు ను నియమించారు.



# సోమశిల అదనపు హెడ్ రెగ్యులేటర్‌ను నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల పర్యవేక్షణలో నిర్మించాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)

సోమశిల అదనపు హెడ్ రెగ్యులేటర్‌ను నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల పర్యవేక్షణంలో నిర్మించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ సోమశిల ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి వెంకటరమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమశిల బికండలేరు వరద కాలువను 12 వేల క్యూసెక్కుల నుండి 24 వేల క్యూసెక్కులకు విస్తరణ చేస్తున్నారు. సోమశిల నుండి 24 వేల క్యూసెక్కుల నీటి విడుదల కొరకు నూతన హెడ్ రెగ్యులేటర్ నిర్మించాల్సి ఉంది. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణా విధానం ఖరారు కాకుండానే వరదకాలవ విస్తరణకు వందల కోట్లు ఖర్చు చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణలో నూతన హెడ్ రెగ్యులేటర్ కు స్థలం ఉన్నందున సులభంగా నిర్మించారు. సోమశిల డ్యాంలో అలాంటి పరిస్థితి లేదు. సోమశిల డ్యాం ప్రాజెక్ట్ రిపోర్టులో పవర్ హౌస్ లేదు. సోమశిల డ్యామ్ పూర్తి అయిన10 సంవత్సరాల తర్వాత పవర్ హౌస్ నిర్మించారు. ఆ సమయంలో బ్లాస్టింగ్ వలన డ్యాం లో కెమికల్ ట్రీట్మెంట్ జరిగిన విషయం పరిగణలోకి తీసుకోవాలి. 40 సంవత్సరాల సోమశిల డ్యాం కట్టడానికి సమస్యలు తలెత్తకుండ హెడ్ రెగ్యులేటర్ ను నిర్మించాలి. కొండలో టన్నల్ నిర్మించాలని ప్రాజెక్ట్ అధికారులు నిర్ణయించారు.. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల నివేదికను అనుసరిస్తూ నిర్మాణం చేపట్టాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. జాతీయ భద్రతా కమిటీ సభ్యులు పరిశీలించేంతవరకు హెడ్ రెగ్యులేటర్ పనులు చేపట్టరాదని పర్యవేక్షణ అధికారికి బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోట్లూరు శ్రీనివాసులు, నరాల సుబ్బారెడ్డి, రఘురామయ్య, రత్నం నాయుడు, నాగలక్ష్మి, పద్మావతి, శిరీష, నారాయణ, ఏవి సుబ్బయ్య, కళ్ళు భాస్కర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ శుద్ధితో ఆలోచిస్తే దేహం ఆలయంతో సమానం

### ఉడిపి పీఠాధిపతి ఈషాప్రియ తీర్థ స్వామీజీ

(షణ్ముఖ వెలుగు, డక్కిలి, మే 5)

మండలంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో 800 ఏళ్ల నాటి పురాతన శ్రీకృష్ణ స్వాముల వారికి ఉడిపి పీఠాధిపతి ఈషా ప్రియ తీర్థ స్వామాజీ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆపై ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మశుద్ధితో ఆలోచిస్తే దేహం ఆలయంతో సమానమని ఉడిపి ఆడమూరు మఠం పీఠాధిపతి ఈషా ప్రియ తీర్థ స్వామీజీ పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో గోసంరక్షణ, రైతులు సంక్షేమం, జానపద కళ అభివృద్ధి కోరుతూ ఈ ఏడాది 300 కిలోమీటర్లు మేర పాదయాత్ర చేపట్టి ప్రారంభించాలని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని. ప్రజల సనాతన ధర్మాన్ని పాటించాలి అన్నారు. ముఖ్యంగా కెమికల్ వాడకాన్ని తగ్గించి ఆర్గానిక్ పెంపొందించాలని దాని వలన ఆరోగ్యం బాగుంటుందని మరియు మన బిడ్డలకు నాణ్యమైన నీరు, గాలి, ఆహారం అందించగలమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం నిషేధించే దిశగా అందరూ సమన్వయ పనిచేద్దామని అన్నారు. షోలింగర్ పాల సముద్రం నుండి గ్రామాల మీదుగా డక్కిలి, రాపూరు, పెంచలకోన వరకు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు తెలిపారు. ఆపై భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామీజీకి డక్కిలి తరఫున చంద్ర స్వామి, డక్కిలి ఎస్ఐ శివశంకర్‌రావు, భక్తులు, తదితరులు ఆహ్వానం పలికారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# విద్యుత్ కొనుగోళ్ల పై జగన్ ది అసత్య ప్రచారం

ప్రజా అవసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు
పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి
యాక్సిస్‌తో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఖజానాకు పన్నుల లబ్ధి
ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 5)

విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.2.49 కు మాత్రమే కొనుగోలు చేశామని జగన్ అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్ ను దాదాపు రూ.5 కంటే ఎక్కువ ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. యాక్సిస్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై వైసీపీ నాయకులు సత్య దూరమైన మాటలు చెప్తున్నారని మంత్రి వివరించారు. యాక్సిస్‌తో చేసుకున్న ఒప్పందం వందకు వంద శాతం సక్రమమే అని పేర్కొన్నారు. యాక్సిస్ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపేణా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. స్వలాభం కోసం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలకు, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలకు చాలా తేడా ఉందని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. అవినీతిలో మునిగితేలిన జగన్?కు.. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి కూడా వక్రంగానే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. సెకీ కేవలం సోలార్ ఎనర్జీ మాత్రమేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. యాక్సిస్ కంపెనీ సోలార్, విండ్ తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులను కూడా నిర్వహిస్తుందని, దీని ద్వారా ప్రజావసరాలు, విద్యుత్ వినియోగం మేరకు అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రానికి అన్ని విధాలా లబ్ధి కలిగే యాక్సిస్ విద్యుత్ ఒప్పందాలపై జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా విష ప్రచారాలు ఆపాలన్నారు. వైసీపీ ప్రభుత్వ అనైతిక

4



# పగటి పూట దొంగతనాలు

ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠా అరెస్ట్
రూ.85 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం
గంజాయి, వాహనాలు స్వాధీనం
ముగ్గురు దొంగలు పట్టివేత
విశేష కృషి చేసిన పొదిలి సర్కిల్ అధికారులకు ఎస్పీ ప్రశంసలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

జిల్లా పోలీసులు మరోసారి చొరవతో నేరాలను ఛేదిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇంటి దొంగతనాలు, ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేశారు. పగటి పూట జనాలు లేని సమయంలో ఇళ్లలో చోరీలు చేస్తూ రాత్రిళ్లు ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఈ ముఠా అరెస్టుతో మొత్తం 16 కేసులు ఛేదించినట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసుల వివరాలు వెల్లడించారు. నిందితులపై గతంలోనూ అనేక కేసులు ఉన్నట్టు విచారణలో తేలిందన్నారు. 2025 మే 4న పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులోని ఎస్‌వికెపి కాలేజీ సమీపంలో ప్రత్యేక వాహన తనిఖీల్లో భాగంగా తెలుపు రంగు టాటా మంజా కారుని ఆపిన పోలీసులు అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు భారీ చోరీలకు పాల్పడిన ముఠాగా గుర్తించారు. అరెస్టైన వారు చీంపర్తి ఫక్రుద్దీన్, చీంపర్తి సింపతిమహబూబ్ పీరా (ఖాదర్‌పల్లి గ్రామం, చాపాడు మండలం, కడప జిల్లా), గాండ్ల లతీఫ్ బాషా (భగత్‌సింగ్ కాలనీ, ప్రొద్దుటూరు)గా వెల్లడించారు. వారిచే నిర్వహించబడిన దొంగతనాల్లో నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు వివరాల ప్రకారం 924.33 గ్రాముల బంగారు ఆభరణాలు (రూ.81 లక్షలు), 3.8 కిలోల వెండి వస్తువులు (రూ. 4.2 లక్షలు), 6.19 కేజీల గంజాయి, నిందితులు ప్రయాణించిన టాటా మంజా వాహనం ఉన్నాయి. ఈ ముఠా ప్రకాశం (3), నెల్లూరు (8), కడప (3), అనంతపురం (1), అన్నమయ్య (1) జిల్లాల్లో జరిగిన మొత్తం 16 చోరీల కేసులకు సంబంధించి నేరాల్లో పాలుపంచుకున్నట్టు తేలింది. ప్రత్యేకంగా చీంపర్తి ఫక్రుద్దీన్‌పై ఇప్పటికే 74 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు, 21 చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అతడు ఇప్పటి వరకు 111 నేరాలకు సంబంధించి విచారణలో ఉన్నాడన్నారు. లతీఫ్ బాషా పై గతంలో 8 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు ఉన్నాయి. సింపతి మహబూబ్ పీరాకు ప్రస్తుతం ఉన్న కేసులు తప్ప గత నేర చరిత్ర లేదన్నారు.

ఈ అరెస్టును విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యవేక్షణలో దర్శి డిఎస్పీ బి లక్ష్మీనారాయణ, పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, పొదిలి, కొనకనమిట్ల ఎస్ఐలు వి వేమన, టి రాజ్ కుమార్, ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐ అరుణరెడ్డి తదితరులు చురుకుగా పనిచేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాలు, ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించి, ఖాదర్‌పల్లి గ్రామంలోని ఫక్రుద్దీన్ ఇంటిలో భద్రపరిచిన బంగారు, వెండి సొత్తును స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ కేసు ఛేదనలో అంకితభావంతో పనిచేసిన అధికారులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు ప్రకటించారు. అభినందనలందుకున్న వారిలో దర్శి డిఎస్పీ బి లక్ష్మీనారాయణ, మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్, పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, మైదుకూరు రూరల్ ఎస్ఐ శివశంకర్, పొదిలి ఎస్ఐ వి వేమన, కొనకనమిట్ల ఎస్ఐ టి రాజ్ కుమార్, కానిస్టేబుళ్లు బి మురళీకృష్ణ, షాకీర్, కోటేశ్వరరావు (కోటి), గురు ప్రసన్న, అంకయ్య, తదితరులు ఉన్నారు. ఈ అరెస్టుతో రాష్ట్రంలోని పలు జిల్లా ప్రజలకు ఊరట కలిగించడంతో పాటు ఇంటి దొంగతనాల పై పోలీసులు ఎప్పటికప్పుడు విజయం సాధిస్తున్నట్లు నిదర్శనమైంది. (తరువాయి 4లో...)





## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే సహించేది లేదు

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను హెచ్చరించారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఆర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు ఆదేశించారు. "మీ కోసం" కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు (తరువాయి 4లో...)

## ప్రజా సమస్యల పరిష్కారానికి సిఎం ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి
డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 5)

క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న రెవెన్యూ తదితర ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం పొన్నలూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు, సాగు, త్రాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ప్రతీ ఒక్క అర్జీనీ స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ కొండపి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి మండలాల వారీగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుచున్నదని, అందులో భాగంగా ఈ నెల 3వ తేదీన మర్రిపూడి మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించగా 250కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. వాటిలో 100 కి పైగా రెవిన్యూ సమస్యలేనని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సోమవారం పొన్నలూరులో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఇంటి పట్టాల మంజూరు, అక్రమ రిజిస్ట్రేషన్స్, (తరువాయి 4లో...)



## రాష్ట్ర వ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక

పేద మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం
రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
రాష్ట్రంలోనే మొట్టమొదటి తృప్తి క్యాంటీన్ నెల్లూరులో ప్రారంభించిన మంత్రి
సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ స్మార్ట్ స్ట్రీట్ ప్రయోగం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)



పేద మహిళలకు చేయూతనిచ్చి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను మెప్మా ఎండి తేజ్ భరత్ తో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. కాంటీన్ నిర్వహణపై మహిళా వ్యాపారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మంత్రి ఆకాక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తృప్తి కాంటీన్ ప్రారంభించటం చాలా తృప్తిగా ఉందన్నారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పంగా మంత్రి చెప్పారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్రం లోనే తొలి తృప్తి కాంటీన్ నెల్లూరు లో ప్రారంభించామని, సారా ప్రాజెక్టు టై అప్ తో నలుగురు మెప్మా మహిళలతో కాంటీన్ ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మంది మెప్మా మహిళలతో 700 కాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఒక్కో మహిళా ఎంటర్ ప్రయినర్ నెలకు 30 వేలు సంపాదించేలా చేస్తామని చెప్పారు. ఒక్కొక్క తృప్తి క్యాంటీన్లో నలుగురు మెప్మా మహిళలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని, (తరువాయి 4లో...)

# పగటి పూట దొంగతనాలు








## రాష్ట్ర వ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక



పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ప్రభుత్వం తరఫున వారికి చేయూత ఇచ్చి స్వయం ఉపాధితో పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్, మెప్మా పీడీ రాధమ్మ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, మెప్మా మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే సహించేది లేదు



ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో బి చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్ధసారధి, వరకుమార్, విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్ల పై జగన్ ది అసత్య ప్రచారం

విద్యుత్ ఒప్పందాలతో అత్యధిక విద్యుత్ వినియోగం (పీక్ అవర్స్) జరిగే సమయంలో ప్రస్తుతం యూనిట్ కు రూ.8 నుంచి 10 వరకు వెచ్చించి విద్యుత్ కోనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజీతో చేస్తున్న తొలి ప్రాజెక్టును త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిఎం ప్రత్యేక శ్రద్ధ



మ్యుటేషన్ పై అర్జీలు రావడం జరిగిందని, అలాగే విద్యుత్ కేబుల్స్, ట్రాన్స్ఫార్మర్స్, స్తంభాలు మార్పు పై, అలాగే పంచాయతీ రాజ్ శాఖ కు సంబంధించి సైడు మురుగు కాలువల నిర్మాణాలపై అర్జీలు రావడం జరిగిందని మంత్రి తెలిపారు. వచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలన చేసి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. ఆర్జీల పరిష్కారానికి అవసరమైతే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు లబ్దిదారులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డి డి లక్ష్మా నాయక్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి పార్ధసారథి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, కర్ణ కోటిరెడ్డి, గుమ్మళ్ళ వెంకట్రావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, అనుమోలు సుధాకర్, అనుమోలు రాజా రమేష్, పల్లపోతు వెంకట్రావు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, మన్యం రమణయ్య, మధుబాబు, సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, నాగిరెడ్డి బాలకృష్ణారెడ్డి, పిల్లి వెంకటనారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు పాల్గొన్నారు.





## పుల్లల చెరువు పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా మేడికొండ అనిల్




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే 5)

పుల్లలచెరువు టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా మేడికొండ అనిల్, ప్రధాన కార్యదర్శిగా బడిపాటి టైటాన్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నియమించారు. ఈ సందర్భంగా మేడికొండ అనిల్ మాట్లాడుతూ తమ పై నమ్మకంతో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తమకు ఈ పదవులు ఇచ్చి బాధ్యత పెంచారని ఆయన అన్నారు. పార్టీకి విధేయుడుగా ఉంటూ ముందుకు సాగుతామని, తమ వంతు పార్టీకి సహాయ, సహకారాలు అందించి పార్టీ పురోగతికి, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# భక్తి ప్రపత్తులతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

### శోభాయమానంగా అభిషేక జల కలశ శోభాయాత్ర

### 108 రకాల దివ్య పరిమళ పుష్ప, ఫల, ప్రసాదాలతో సారె సమర్పణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మే 5వ తేదీ, సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు 108 కలిశాలతో స్థానిక రంగారాయుని మంచినీటి చెరువు నుండి తీర్థ జలమును తీసుకుని వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో తొలిగా వినాయక పూజను ఉభయ దాతులచే ఆలయ అర్చకులు నిర్వహింప చేశారు. అనంతరం 108 కలిశాలను సిద్ధం చేసి జై వాసవి జై జై వాసవి నామస్మరణతో మహిళలు తమ తలపై పెట్టుకుని రంగారాయుని చెరువుకు స్థానిక గాంధీ రోడ్డు, దక్షిణం బజార్, ఏనుగు చెట్టు వీధి, పప్పు బజార్, బంగారు వర్తక దుకాణ సముదాయాల మీదుగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మీదుగా శోభాయమానంగా మంగళ వాయిద్యముల నడుమ రంగారాయుని చెరువు చేరుకున్నారు. తదుపరి గంగా మాతకు పూజ నిర్వహించి అభిషేక జలము సేకరించి ఆలయమునకు విచ్చేశారు. పువ్వాడ శ్రీమన్నారాయణ వాసవి పతాకమును ఎగురవేసి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మహిళలు ఒక్కొక్కరిగా అభిషేక జలమును అర్చకులకు అందించి అమ్మవారికి అభిషేకింపజేశారు. రంగారాయుని చెరువు వద్ద నగరంలోని వాసవి క్లబ్ సభ్యులు శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో శ్రీ వాసవి కోలాట భజన మండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు స్థానిక గాంధీ రోడ్డులోని కోదండ రామస్వామి దేవస్థానం వద్ద నుండి శ్రీ వాసవి మాతకు 108 రకాల దివ్య పరిమళ పుష్ప ఫల ప్రసాదాలతో ఊరేగింపుగా విచ్చేసి సారె సమర్పించారు. కార్యక్రమంలో పెనుగొండ నుండి చెన్నై బయలుదేరిన వాసవి జ్యోతి ఆలయమునకు రాగా భక్తులు నీరాజనాలు సమర్పించారు. అనంతరం వాసవి కోలాట భజన మండలి వారిచే కోలాట నర్తనం, గుడి ఉత్సవం తీర్థ ప్రసాద వినిమయం జరిగింది.





## ఎమ్మెల్యే కోటంరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన తోట శోభారాణి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తోట శోభారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల కుండీ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# 7వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమ్మె






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో గత ఆరేళ్లుగా ప్రజలకు గ్రామ, కొండ ప్రాంత పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌కు ఆర్థికంగా,అర్థికేతర సమస్యల పరిష్కారం, రావలసిన బెనిఫిట్స్ కోసం చేపట్టిన సమ్మె కలెక్టరేటు వద్ద 7 వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు ప్రకాశం జిల్లా ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ మద్దతు ప్రకటించారు. ప్రకాశం జిల్లా ఏపీఎన్‌జీజీవో ప్రెసిడెంట్ కె శరత్ బాబు, సెక్రటరీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు న్యాయమైన డిమాండ్స్ అయిన ఆరేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సీహెచ్‌వోలను రెగ్యులర్ చేయడం, ఎన్‌హెచ్‌ఎం 23% హైక్ అమలు చేయడం,ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించడం, ఈపీఎఫ్ వో బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్ గ్రేసియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ ప్రభుత్వం వారిని కోరారు. సమ్మె చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల గత నెల జీతం ప్రభుత్వ ఉన్నతాధికారులు నిలుపుదల చేయడం హేయమైన చర్యగా తెలిపారు. అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం హెల్త్ మినిస్టర్ దగ్గరికి పోతే, జాబ్ తీసేస్తాం, మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు ధోరణిలో, సీహెచ్‌వోల పట్ల, నర్సింగ్ వ్యవస్థ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని, తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని,చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే కొన్ని సోషల్ మీడియా లో మా సీహెచ్‌వోలు ఇతర కేడర్లను కించపరుస్తూ కామెంట్స్ పెట్టారు అని వచ్చిన అభియోగం అనేది పూర్తిగా ఎవరో కావాలని కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసుకొని కేడర్ల మధ్య చిచ్చు పెట్టే రీతిగా రెచ్చగొట్టే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం గమనించి మా అసోసియేషన్ తరుపున ఆ అకౌంట్ మీద సైబర్ క్రైమ్ నందు కంప్లైంట్ చేయడం జరిగింది, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తపరుస్తూ ప్రజారోగ్య వ్యవస్థ లో పనిచేస్తున్న మన అందరం ఒక కుటుంబం లాగా మెలుగుతూ ఎవరు కూడా ఏ ఒక్క కేడర్ ని అవమానించేలా, కించపరిచేలా వ్యాఖ్యలు చేయకుండా, గౌరవంగా అవగాహనతో పనిచేస్తూ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ ఒంగోలు తాలూకా ప్రెసిడెంట్ మంజీష్ , ఏపీఎంసీఏ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీకాంత్, ప్రకాశం జిల్లా సెక్రెటరీ ప్రసన్న, ఉపాధ్యక్షులు జీవన్ జ్యోతి, జె రమేష్, రామాంజనేయులు, కామేష్, 538 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు మంచినీరు అందించాలి

### తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే 5)

మండలంలోని వివిధ రకాల వ్యాపారస్తులకు దుకాణదారులకు మండల తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రతి ఒక్కరికి మంచినీరు అవసరమన్నారు. కావున మండలంలోని వివిధ రకాల షాపుల, దుకాణదారులు మండల కేంద్రమైన పుల్లలచెరువు మండలానికి చుట్టూ పల్లెటూర్ల నుంచి రైతులు, సామాన్యులు వివిధ పనులను నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ ప్రాంతాలకు వెళ్ళడానికి ప్రయాణికులు విరివిగా వస్తున్నారు. తప్పనిసరిగా షాపుల ముందు రైతులు, సామాన్య ప్రజలకు మంచినీటి కుండలు ఏర్పాటు చేసి మంచినీరు అందించాలని ఆయన కోరారు. అలాగే పశువులు, పక్షులు, మూగజీవాలు నీటి కోసం అల్లాడిపోతున్న సంగతి మన అందరికి తెలిసిందే. చిన్న చిన్న తొట్లు డ్రమ్ము లాంటివి ఏర్పాటు చేసి పశువులకు కూడా తాగునీరు అందించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించాలంటే ప్రాక్టికల్ నాలెడ్జ్ అవసరం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 5)

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో సంఘ్ చాలక్ మోహన్ భగవత్ జీ పిలుపు మేరకు సర్వ స్పర్శి, సర్వవ్యాపి లో భాగంగా కందుకూరు ఖండ పరిధిలోని, పొన్నలూరు మండల కేంద్రంలో ఆదివారం 4వ తేదీ రాత్రి 8 గంటలకు, ఆర్ఎస్ఎస్ పొన్నలూరు శాఖ ఆధ్వర్యంలో, సరస్వతీ బాల మందిర్, పొన్నలూరు, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయముతో 10వ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన పొన్నలూరు విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లి తండ్రులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆర్ఎస్ఎస్ శారీరక ప్రముఖ్ నాగశేఖర్ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ పుస్తక నాలెడ్జ్ తో పాటు ప్రాక్టీకల్ నాలెడ్జ్ పెంపొందించుకొంటే విద్యలో మీరు అనుకొన్న స్థాయిని అందుకోగలరని విద్యార్థిని, విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో రెండో క్లాస్ విద్యార్థిని చాలువాది తన్విశ్రీ తన భారత నాట్యంతో అందరిని అలరించింది. విద్యార్థులకు బహుమతిగా భరత మాత చిత్ర పటంతో పాటు ఒక పెన్ అందిచడం జరిగింది. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో

# వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ ఆదేశం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)

సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పిడి గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 345 అర్జీల కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 345 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 133 , పోలీస్ శాఖ కు 16, మున్సిపల్‌శాఖకు సంబంధించి35, సర్వేకు 44, పంచాయతీరాజ్‌శాఖకు 40 అర్జీలు అందాయి. కార్మికుల కనీస వేతనం 35 వేలు చేయాలి. రోజురోజుకి ఆకాశాన్ని అంటుతున్న ధరలు, పెరుగుతున్న అవసరాలు, తరుగుతున్న ఆర్థిక వనరులు దృష్ట్యా, దినసరి కార్మికులకు కనీస వేతనం 35 వేలు చేయాలని, కనీస వేతనాల బోర్డు ను తక్షణమే నియమించాలని కోరుతూ ఎఐటియుసి నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

#### ప్రత్యామ్నాయంగా టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలం కేటాయించాలి
#### బర్మాషల్ గుంట ప్రజల విన్నపం

గత 50 సంవత్సరాలకు పైగా నెల్లూరు నగరం పాత చెక్ పోస్ట్, బర్మాషల్ గుంట, రైల్ వీది ప్రాంతంలో రైల్వే స్థలాల్లో సుమారు 143 కుటుంబాలు నివసిస్తున్నామని, రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఈ నెల 6వ తేదీ నాటికి తమను ఖాళీ చేయమని రైల్వే అధికారులు హెచ్చరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ కు ఆయా ప్రాంతాల ప్రజలకు తెలిపారు. ఈ సమస్యపై సోమవారం పి జి ఆర్ఎస్‌లో అర్జీని అందజేశారు. తమకు ఇదివరకు కేటాయించిన ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికీ అసంపూర్ణంగా ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేసి ఒక నెల సమయం ఇవ్వాలని కలెక్టర్‌కు విన్నవించారు. వీరితో కలిసి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎపిజిఈఎ ఆధ్వర్యంలో ప్రసాద్ చంద్రకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 5)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్ చంద్ర ను ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం లోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం చేశారు.సన్మాన కార్యక్రమం ద్వారా సంఘం మరియు ఉద్యోగుల మధ్య ఒక సానుకూల వాతావరణం ఏర్పడుతుందని ఎ పి జి ఈ ఎ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వేంకటేశ్వర రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ప్రసాద్ చంద్ర మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడటం, వారి సమస్యలను పరిష్కరించడం, సంఘం యొక్క కార్యకలాపాలను నిర్వహించడంలో సహాయపడతానని అన్నారు. ప్రసాద్ భవిష్యత్తులో మరెన్నో పదవులు స్వీకరించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంచుకొని ఆనందించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎం రమేష్ బాబు, కార్యదర్శి జివి సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మస్తాన్ వలి, గోపీనాథ్ సంఘం సభ్యులు పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ప్రజా రవాణా శాఖ ఉద్యోగి వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యం....అడుగడుగునా ఆరోగ్యం...!




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

### ప్రకృతి వ్యవసాయమే రైతుకు ప్రయోజనకరం ప్రజలకు ఆరోగ్యకరం
### ఖరీఫ్ యాక్షన్ ప్లానింగ్ లో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ
### ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ మాధురి

గోఆధారిత, సేంద్రీయ సాగుతో పండించిన పంటల ఆహార ఉత్పత్తులతోనే మానవాళికి ఆరోగ్య రక్షణ అని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ మాధురి అన్నారు. కేపీపీ ఖరీఫ్ యాక్షన్ ప్లానింగ్ లో భాగంగా మండలంలోని దేవరంపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి లాభాల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి యూనిట్ ఇంచార్జ్ మాధురి మాట్లాడుతూ రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంతో పండించే పంటలతో తయారుచేసే ఆహార ఉత్పత్తులు విషపూరితమై మనుషుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతోందన్నారు. ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసి భవిష్యత తరాలకు ముప్పు కలిగించవద్దని సూచించారు. సేంద్రీయ సాగు చేసిన ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ఈ విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి లాభాల గురించి వివరించారు. వివిఏ కేశవ మాట్లాడుతూ ప్రతి మహిళా రైతు ఇంటిదగ్గర స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని, రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయమే ప్రధానమవుతుందని, రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా పీఎండీఎస్ విత్తన గుళికలు ఏ విధముగా చేసుకోవాలి అనేది రైతులకు చేసి చూపించారు. అనంతరం గ్రామంలో మూడు సంవత్సరాల నుంచి ప్రకృతి వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రైతు చలపతి రావు ను శాలువతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమానికి గ్రామ రైతులు, సచివాలయ సిబ్బంది, వివోఏలు పకృత్తి వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్‌పి లు మరియమ్మ, ఐశ్వర్య, నాని, కృష్ణవేణి, మన్మధ, తదితరులు పాల్గొన్నారు.







## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన ఎస్ఐ నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, కంభం, మే 5)

కంభం పట్టణంలోని పలు చోట్ల ఎస్ఐ నరసింహారావు సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. కంభం పట్టణం నుండి తురిమెల్ల మీదుగా ప్రయాణించే పలు ద్విచక్ర వాహనాలను తన సిబ్బంది తో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.. అనంతరం ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని నేరం రుజువు అయిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అలాగే వాహన దారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ బెల్ట్ పనులకు ఎమ్మెల్యే దామచర్ల శంఖుస్థాపన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)
ఒంగోలు నగరంలోని రాంనగర్ లో గ్రీన్ బెల్ట్ పనులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు నగరంలో అపార్ట్మెంట్ కల్చర్ పెరగడంతో వాటిలో ఉండే పెద్దవారికి మంచి ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రాంనగర్‌లో గ్రీన్ బెల్ట్ కు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఒంగోలు నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్నట్లు వివరించారు. ఒంగోలు నగరంలోని ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు దామచర్ల తెలిపారు. అమృత్ -2 పథకం కింద 410 కోట్ల రూపాయలతో పాత పైపు లైన్ల మార్చి కొత్త పైపు లైన్ల వేయనున్నట్లు చెప్పారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అప్పటి వరకు ఎక్కడైనా నీటి సమస్య ఉంటే వెంటనే ట్యాంకర్ల ద్వారా పంపిస్తామని వివరించారు. టిడ్కో లబ్ధిదారులకు వాటిని త్వరలో ఇళ్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఒంగోలు నగరంలో పేదలకు రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఎల్ఏ దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ గోపి, టీడీపీ నాయకులు బండారు మదన్,15 వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, బబ్లూ, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, పాలపర్తి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## బండలాగుడు పోటీలు ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, మే 5)
మండలంలోని జేసీ అగ్రహారం గ్రామంలో శ్రీ పట్టాభిరామ స్వామి వారి ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలి

### కార్పొరేటర్లకు సూచించిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)
ఒంగోలు నగర పాలక సంస్థ కార్పొరేటర్లు తమ పరిధిలోని డివిజన్లో తిరుగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సూచించారు. ఒంగోలు నగరంలోని టిడిపి కార్యాలయంలో టీడీపీ కార్పొరేటర్లతో ఎంఎల్ఏ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ నగర పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండడం ద్వారా వారికి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి మీతో చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా తాగునీటి విషయమై అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్లకు సూచించారు. ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్లను పంపించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో చర్చించాల్సిన అంశాల గురించి ఎమ్మెల్యే కార్పొరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి పాల్గొన్నారు.

## జనసేన సేవకు ప్రతిరూపం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)
జనసేన పార్టీ నెల్లూరు జిల్లా పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్, వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు, నెల్లూరు నగర పర్యవేక్షకులు, గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజుల నుండి, 16వ డివిజన్ జనసేన పార్టీ మహిళా నాయకురాలు, గునుకుల విజయలక్ష్మి, పర్యవేక్షణలో, ఈ వేసవలో ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు, ప్రతిరోజు మజ్జిగ, శీతల పానీయాలు, మంచినీరుని, వందల లీటర్లలో, ప్రజలకి అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ మాట్లాడుతూ జనసేన పార్టీ సేవకు ప్రతిరూపమని, అధికారంలో భాగస్వామ్యం అయినప్పటికీ, మా పెద్దలు వేములపాటి అజయ్ సూచనలతో, ఈ చలివేంద్ర శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఇకపై కూడా నగరంలో అనేక డివిజన్లో చలివేందర్ లను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, 16వ డివిజన్ జనసేన పార్టీ మహిళా నాయకురాలు, విజయలక్ష్మి , వీర మహిళ, శాంభవి, 16 డివిజన్ నాయకులు, నరహరి యాసిన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్

### మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసీలను బలిగొంటున్న కేంద్రం

### అటవీ సంపద, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పగించే ప్రణాళిక

### వెంటనే ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)
మావోయిస్టులతో పోరాడే సాకుతో ఆపరేషన్ కగార్ పేరుతో పారా మిలటరీ జలాలను అడవుల్లోకి దింపి అమాయక ఆదివాసులను చంపుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. ఒంగోలులోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ మావోయిస్టుల ఏరువేతే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ ను నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ అడవులలో జీవించే ఆదివాసులను తరిమికొట్టి అటవీ ఖనిజ సంపదలు, ప్రకృతి వనర్లను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమే లక్ష్యంగా భూతకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని, అమాయక ఆదివాసి గిరిజనులు ఊచకోచకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని, మావోయిస్టు పార్టీల నాయకులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆపరేషన్ కగార్ ఆదివాసీల అణిచివేత చత్తీస్గడ్, అబూజ్ మడ్ ప్రాంతంలో మొత్తం నాలుగు వేల చదరపు కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో కొనసాగుతుందన్నారు. ఇందులో 237 గ్రామాలలో గోండు, మోదియా, హౌస్, హల్వా తెగలకు చెందిన 35 వేల మంది ఆదివాసీల జీవిస్తున్నారని, అక్కడ ఈనప ఖనిజం, గ్రాఫైట్ సున్నపురాయి, యురేనియం తదితర ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం 14 ఒప్పందాలు కుదుర్చుకుందని అన్నారు. ఈ ఒప్పందం అమలులో భాగంగానే మోడీ ప్రభుత్వం అమాయక ఆదివాసీలపై హత్యాకాండని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే 400 మంది ఆదివాసీలు మరణించారని ప్రభుత్వ లెక్కలు చెబుతుందన్నారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా చట్టసభలలో, సభల బయట సిపిఐ పోరాటం సాగిస్తుందన్నారు. ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంపై దుష్ప్రచారం మానుకోవాలి

### జనసేన నాయకులు హల్చల్ జహీర్ అలీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 5)
డిప్యూటీ సీఎం పై దుష్ప్రచారం మానుకోవాలని జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్ అలీ అన్నారు. జమ్మూ, కాశ్మీర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందూ మతాన్ని టార్గెట్ చేసి పాల్పడిన దాడుల గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడితే, ముస్లిం సమాజాన్ని కించపరిచారు అని నీచంగా వైసీపీ నాయకులు మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. సోమవారం పొదిలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్ ప్రేరేపిత ముస్లిం ఉగ్రవాదులు వేరు, ముస్లిం సమాజం వేరు ఆ విషయం ప్రతి భారతీయుడు అర్థం చేసుకున్నారన్నారు. 2018లో కాకినాడలో ముస్లిం, రెల్లి వర్గాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో, ముస్లింలకు మెరుగైన గుర్తింపు, చేరికను తన పార్టీలోనూ, భవిష్యత్తులో ఏ ప్రభుత్వంలోనూ అందిస్తామని హామీ ఇచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారి సహకారాన్ని ఆయన గుర్తించి, వారికి గౌరవం, భద్రత కల్పించాలని నొక్కి చెప్పారు. ముస్లింలు దేశంలో కీలక పాత్రధారులు, వారిని కేవలం మైనారిటీ సమూహంగా చూడకూడదని పేర్కొన్నారు. ఇలా విషప్రచారం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నాడు పరమతాలను అవమానపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## కనిగిరి స్నేహాహస్తం ఆధ్వర్యంలో భోజనం వసతి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 5)
ఆర్టీసీ కండక్టర్, దళిత నాయకుడు చాట్లా ప్రసాద్ రావు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు డార్విన్, హిమ వర్ధన్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు, యాచకులకు, మతిస్థిమితం లేని వారికి సోమవారం అన్నదానం చేశారు. డార్విన్, హిమవర్ధన్ మాట్లాడుతూ తన తండ్రి ప్రసాదరావు వృత్తి పట్ల, సమాజం పట్ల అంకిత భావంతో ప్రతినిత్యం దళిత బహుజనులు పేద ప్రజలకోసం ఆలోచించే మంచి వ్యక్తిని, సమాజాన్ని, కుటుంబాన్ని సమపాళ్లలో చూసుకుంటూ మాకు ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని హుందాతనాన్ని నేర్పారన్నారు. స్నేహహస్తం అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రసాద్ రావు వర్ధంతి సందర్భంగా పేదలకు ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేకార్యక్రమాలకు ఎల్లప్పుడు మా స్నేహ హస్తం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శంకర్, దుర్గం బాప్టిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు టిడ్కో గృహాలు కేటాయించాలి



## వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)**

నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో బర్మాషాల్ గుంట రైల్వే స్థలాల్లో నివసిస్తున్న వారితో కలిసి వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బాధితులకు టిడ్కో గృహాలు కేటాయించాలని వినతి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన బాధితుల పరిస్థితి, ఆందోళనను కలెక్టర్‌కి తెలియజేసి బాధితుల ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా టిడ్కో ఇళ్ళను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించి బాధితులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారిని టిడ్కో ఇళ్లకు తరలించిన తర్వాతే అక్కడ రైల్వే ట్రాక్ విస్తరణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బర్మాషాల్ గుంట రైల్వే స్థలాల్లో నివసిస్తున్న వారి పరిస్థితిని జిల్లా కలెక్టర్‌కు తెలియజేసి టిడ్కో ఇల్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశామని, అందుకు కలెక్టర్ పాజిటివ్‌గా స్పందించి బాధితులకు టిడ్కో ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. బాధితులకు టిడ్కో ఇల్లు కేటాయించిన తర్వాతే వారి ఇల్లు తొలగిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు. బాధితులకు ఇచ్చిన ఆరంకణాల ప్రభుత్వ స్థలాల్లో త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, సకాలంలో బాధితులకు అందించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజా హుస్సేని, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటూకూరు, నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి, కార్పొరేటర్లు కామాక్షిదేవి, జయలక్ష్మి, నీలి రాఘవరావు, నేతాజీ వేదవతి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు పెర్నేటి కోటీశ్వర్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మున్వర్, యస్దాని, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, మాబాషా, పెంచలయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పై సత్వర చర్యలతో బాధితులకు న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యం

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 80 ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)**

బాధితులు నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కారించేందుకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (మీ కోసం) కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన 80 ఫిర్యాదిదారుల అర్జీలను జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుంటుంబ సమస్యలు, చీటింగ్, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళా పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శిక్షణ తరగతులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)**

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు (సోమవారం) న వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా 7వ రోజు కార్యక్రమాలకు 85 మంది విద్యార్థులు హాజరయ్యారు. వేసవి శిక్షణా శిబిరం 7వ రోజు కార్యక్రమంలో స్టోరీ టెల్లింగ్ , ధ్యానం - కాశీ విశ్వనాథ్ పిల్లలకు దేశనాయకుల జీవిత చరిత్రలకు సంబంధించిన కథలు చెప్పటం జరిగింది. తదుపరి పిల్లల చేత పుస్తకాలు చదివించడం జరిగింది. అనంతరం పిల్లలచేత ధ్యానం చేయించి, ధ్యానం చేయటం వలన కలిగే ఉపయోగాలు గురించి చెప్పటం జరిగింది. స్పోకెన్ ఇంగ్లీషు-గ్రామర్‌లో పిల్లలకు వి వెంకయ్య ఇంగ్లీష్ స్పీకింగ్ ప్రాక్టీస్ చేయటం, బోధించటం జరిగింది. యోగా క్లాస్- టి శ్రీనివాసరావు పిల్లలతో యోగాసనాలు చేయించటం జరిగింది. లూసిడా హ్యాండ్ రైటింగ్, ఫోనిక్ సౌండ్స్ నందు ఆర్. బిందుమణి అక్షరాలు రాసి,పదాలు లలో సౌండ్స్ గుర్తించటం పిల్లలకు చెప్పారు. క్రాఫ్ట్ క్లాస్ నందు న్యూస్ పేపర్స్ తో అందమైన చేతి సంచులు చేసి చూపించారు. తర్వాత పిల్లలతో కూడా చేయించారు. జాలాది మోహన్,కవి, వ్యక్తిత్వ వికాసకులు మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై పిల్లలకు అవగాహన కల్పిస్తూ మోటివేషన్ విషయాలు మరియు మోటివేషన్ కథలు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలను జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆది లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలు మాత్రమే కాకుండా గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని, సమ్మర్ క్యాంపులు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని,ఈ సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలను ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి సమ్మర్ క్యాంప్ లోని కార్యక్రమంలకు పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం, దగ్గరుండి చూసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.






# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగుతుంది

## జిల్లా వైసీపీ ఇన్చార్జి కారుమూరి నాగేశ్వరరావు

## మా కార్యకర్తలను వేధించిన వారిని వదిలి పెట్టబోం

## డాక్టర్ బెప్పలి శివప్రసాద్ రెడ్డి

## మీడియా సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)**

రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగుతుందని ప్రకాశం జిల్లా వైసీపీ ఇన్‌ఛార్జి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. వైసీపీ నియోజక వర్గాల నియామకాలు గురించి విస్తృతంగా చర్చించినట్లు ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి తెలిపారు. వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. దర్శి ఎమ్మెల్యే, పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ఇంచార్జి కారుమూరి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. దర్శిలో పార్టీ కార్యకర్తలను అక్రమకేసులు పెట్టి వేదిస్తున్నారని, తమ పార్టీ అధికారంలోకి వచ్చాక తమ పార్టీ కార్యకర్తలను వేధించినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. జిల్లా ఇంచార్జి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీని బలోపేతం చెయ్యడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఆమలౌతందని, పోలీసులు చట్టపరిధిలో పనిచెయ్యకుండా టీడీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు, వైసీపీ కార్యకర్తలకు పనులు చేయవద్దనడం కరెక్ట్ కాదని అన్నారు. ఇటీవల చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్ ప్రారంభించారని, దానివల్ల పబ్లిసిటీ తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. రైతుల్ని ఆదుకోవడంలోపూర్తిగా కూటమి ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రైతుల్ని ఆదుకుందని, మూడువందలకోట్లు స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి రైతుల్ని ఆదుకుందని పేర్కొన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పి అమరావతిలో భూముల్ని దోచుకుంటూ మీ కొడుక్కి, మనమడికి సంపద సృష్టి చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు సముచిత న్యాయం

## కూటమి సర్కార్ తోనే సాధ్యం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)**

రైల్వే స్థలాల నిరాస్వితులకు కూటమి ప్రభుత్వం తరపున జనసేన నాయకులు కిషోర్ గునుకుల భరోసా ఇచ్చారు. మంత్రి నారాయణ తన నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోని పేదలకు అన్యాయం చేయరన్నారు. మరో గంటలో నెల్లూరు సిటీ ఎమ్మార్వో ,కమిషనర్ సహకారం తో ఇల్లు లేని వారికి సత్వరమే ప్రత్యామ్నాయ ఇల్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... కళ్ళకు కట్టినట్టు అభివృద్ధి చూపిస్తుంది... అభివృద్దే నారాయణ లక్ష్యమన్నారు. వైసిపి నాయకులు వక్రీకరించకండి మీకు తెలుసు కేంద్ర రైల్వే స్థలాలు ఎప్పటికైనా ఖాళీ చేయాల్సిందేనన్నారు. ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. అందరికీ ప్రత్యామ్నాయంగా టిడ్కో ఇల్లులు ఏర్పాటు చేసిన తర్వాతే ఇక్కడి నుంచి కదిలిస్తామన్నారు. ఇది 2014నుంచి నడుస్తున్న విషయమేనన్నారు. కూల్చడం కూటమి లక్ష్యం కాదన్నారు. వైసీపీ నాయకులు తెల్లవారుజామున ముందస్తు సమాచారం లేకుండా ఇల్లు కూల్చిన సంగతి ప్రజలు ఇంకా మర్చిపోలేదు.కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులు ఇక్కడ ప్రజలకు వారి ప్రభుత్వం హయాం లో పట్టాలు ఎందుకు ఇవ్వలేదు అనేది తేల్చాలి...అది జరిగే పని కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు సత్వరమే టిట్కో హౌసెస్‌లో నివాసం ఏర్పాటు చేసిన తర్వాతనే ఎంక్రోచ్మెంట్ ఉంటుందన్నారు. ఎమ్మార్వో కమిషనర్ మరో గంటలో ఇక్కడికి వచ్చి వారి వివరాలు సేకరించి ప్రత్యామ్నాయలను ఏర్పరుస్తున్నారని నెల్లూరు సిటీ పర్యవేక్షకులు, గునుకుల కిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జనసేన పార్టీ అన్నారు. గత ఆరు నెలలుగా రైల్వే స్థలాలను ఖాళీ చేయించాల్సిన సంగతిని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్న తరుణంలో ఇప్పటికిప్పుడేదో నిర్ణయం తీసుకున్నట్టు వైసిపి నాయకులు హడావుడి చేయడాన్ని ఖండిస్తూ స్థానికులను జనసేన నాయకులు కిషోర్ గునుకుల వారిని కలిసి భరోసా ఇచ్చారు. ఎవరైతే ఇల్లు కలిగి ఉన్నారో వారు పోను మిగిలిన వారిని ఎమ్మార్వో మరియు కమిషన్ పరిశీలించి టిడ్కో హౌసెస్ లో ప్రత్యామ్నాయం నివాసం ఏర్పాటు చేసిన తర్వాత మాత్రమే ఇక్కడ కటటడాలు కూల్చి వేయడం జరుగుతుంది. ప్రతిపక్ష నాయకులు కూడా దీన్ని వక్రీకరించకుండా ఎప్పటికైనా కేంద్ర రైల్వే ప్రభుత్వ స్థలాలు వారికి అప్పజెయ్యాల్సిన బాధ్యతను ముందుకు తీసుకెళ్లాలన్నారు. స్థానికుల సహకారంతో ప్రతి ఒక్కరికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసిన తర్వాతనే ఇక్కడ అక్రమాలు కొల్చడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పాక్షికంగా ఇచ్చిన టిడ్కో హౌసెస్ లో కూడా సదుపాయాలు కల్పించే బాధ్యతను కోటమి ప్రభుత్వం కల్పిస్తుంది స్థానికులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సిటీ పర్యవేక్షకులు,ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,వారి సతీమణి విజయలక్ష్మి,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్,జనసేన నాయకులు యాసిన్, శాంభవి,నరహరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌కి గురైన బాలుని హనీష్ వైద్యానికి చేయూత

### సీతారావమ్మా మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ రూ.25 వేల సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5) ఈ ఏడాది సంక్రాంతి పండుగ రోజు పేర్నమిట్ట గ్రామం శాంతినగర్ కాలనీకి చెందిన రాతికింద రవి, నాగమ ల్లేశ్వరి చిన్న కుమారుడు హనీష్ విద్యుత్ ప్రమాదంలో కుడి చేయి కోల్పోయి వైద్యానికి ఇబ్బంది పడుతున్న కుటుంబానికి సీతారావమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మద్దినేని శాంతమ్మ వారి ట్రస్ట్ నుంచి రూ. 25,000పంపారు. దానికి సంబందించిన చెక్‌ను నూకతోటి శరత్ బాబు వారికీ అందజేశారు. మానవత్వంతో స్పందించిన ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5)

జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు, సుజాత నగర్ 3వలైన్ నందు కాపు కుటుంబ సభ్యుడు రాసం మల్లయ్య ఏప్రియల్ 28న చనిపోయారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేనందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు స్వర్గీయ పిల్లా వెంకటేశ్వరరావు 5వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి, సోమవారం మల్లయ్య కుటుంబానికి రూ.7,500, 2 బస్తాల బియ్యం సహాయ, సహకారాలు అందజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం సభ్యులు, దాతలు నరహరి సాంబయ్య రూ.5,000, 1 బస్తా బియ్యం, తంజావూరి శ్రీనివాసమూర్తి రూ.1000, మేకల నారాయణ రూ.1000, చింతలపల్లి నారాయణ రూ.500, వుమ్మడిశెట్టి శ్రీనివాసరావు, మిరియాల వెంకటేశ్వర్లు, అడుసుమిల్లి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలో కొనసాగుతున్న వైసీపీ సేవా కార్యక్రమాలు

### వీఆర్‌సీ సెంటర్‌లో వైసీపీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)

నెల్లూరు విఆర్సి సెంటర్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలకు మజ్జిగ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించాలనే దృక్పథంతో నెల్లూరు నగర నియోజకవర్గంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎండవేడిమి ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు.. చలివేంద్రాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మరో రెండు రోజుల్లో మరి కొన్ని చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజా హుస్సేని, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటూకూరు, నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కామాక్షి దేవి, జయలక్ష్మి,నీలి రాఘవరావు, నేతాజీ వేదవతి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు పెర్నేటి కోటీశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మున్వర్, యస్దాని, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, మాబాషా, పెంచలయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలతో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

### సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో జిల్లా పోలీస్ శాఖకు డ్రోన్ కెమెరా అందజేత









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 5) తర్లుపాడు స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాలకు తర్లుపాడు మండలానికి చెందిన బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న వెలుగు కాశీరావు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీతో కూడిన డీజేఐ ఏఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో బహుకరించటం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను తర్లుపాడు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్ కెమెరా ద్వారా లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, ముఖ్యమైన కేసుల్లో క్రైమ్ సీన్ మానిటరింగ్ ద్వారా నేర దృశ్యాలు సాక్షాల సేకరణకు, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు, ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, విపత్తు సమయంలో రెస్క్యూ, సహాయక చర్యలు, తప్పిపోయిన వ్యక్తులు, అనుమానితులను గుర్తించడం వంటి టార్గెట్ ట్రాకింగ్‌కు, తీర ప్రాంత గస్తీకి, ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలకు అవకాశం ఉన్న శివారు, నివాసిత ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడకు డ్రోన్లను పంపి నిఘా ఏర్పాటు చేశామన్నారు. పోలీసుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని మరియు తద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పోలీస్ సిఐ వెంకటేశ్వర్లు, తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మ నాయుడు, సిబ్బంది ఉన్నారు.

---

## విపిఆర్ మనుషులు విచ్చలవిడిగా

# అక్రమ మైనింగ్ చేస్తున్నారు

### రాష్ట్ర సంగీత నృత్య కళా అకాడమీ మాజీ చైర్ పర్సన్ పొట్టేళ్ల శిరీష

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 5)

మా నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ ఆదివారం మీడియా సమావేశం పెట్టి సైదాపురం క్వార్జ్ గనులలో జరుగుతున్న అక్రమ మైనింగ్ సంబంధించి ఆధారాలు బయట పెట్టడం జరిగిందని రాష్ట్ర సంగీత నృత్య కళా అకాడమీ మాజీ చైర్ పర్సన్ పొట్టేళ్ల శిరీష అన్నారు. వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శిరీష మాట్లాడుతూ నిన్నటి మీడియా సమావేశానికి కౌంటర్‌గా మీడియా సమావేశం పెట్టిన బీద రవిచంద్ర అక్రమ మైనింగ్ జరగడంలేదని, విపిఆర్ అక్కడ ఫ్యాక్టరీ పెడుతున్నారని చెప్పడం జరిగిందన్నారు. విపిఆర్ అక్కడ ఫ్యాక్టరీ పెట్టే పక్షంలో సైదాపురం మండల మాజీ జెడ్పిటిసిగా, స్థానికురాలిగా నేను స్వాగతిస్తానన్నారు. కానీ శంకుస్థాపన కూడా చేయని ఫ్యాక్టరీ కోసం గత పది నెలలుగా అన్ని మైన్లను మూసి వేయించి వాళ్లతో కలిసిన కొన్ని కంపెనీలకు మాత్రమే మైనింగ్ చేయడానికి అనుమతి ఇచ్చి, ఆ ఖనిజాన్ని రెండు కంపెనీల ద్వారా విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. సైదాపురం మండల మాజీ జెడ్పిటిసిగా గత నాలుగు నెలలుగా ఈ అక్రమ మైనింగ్ ఆపాలని జిల్లా కలెక్టర్ , మైనింగ్ డిడి , డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ వారిని కూడా కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మైనింగ్ లో భాగంగా జిలేటన్ స్టిక్స్ వాడుతున్నారని డీఎస్పీని , యస్.ఐ కలిసి కంప్లైంట్ చేసినప్పటికీ ఎటువంటి ఉపయోగం లేదన్నారు. బీదరవిచంద్రకి తెలుసో తెలియదో కానీ గత నాలుగు నెలలుగా మా మండలంలో అక్రమ మైనింగ్ ఆపమని నేను ఎంతగా పోరాడుతున్న ఏమాత్రం ప్రయోజనం లేకపోగా ఈరోజు మీరు చెబుతున్న అదే విపిఆర్ మనుషులు విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ చేస్తున్నారు. అన్ని అనుమతులు ఉన్న మైనింగ్ కంపెనీ మూసివేసి వారికి మైనింగ్ అనుమతులు ఇవ్వకుండా అనుమతులు లేని కంపెనీల ద్వారా విపిఆర్ మైనింగ్ చేస్తున్నారు. అనుమతులు ఉన్న కంపెనీలకు మాత్రం మీరు మైనింగ్ చేయాలంటే మైనింగ్ చేసిన ఖనిజాన్ని నాకే అమ్మాలని కండిషన్ పెడుతున్నారు బీదరవిచంద్ర ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీదరవిచంద్ర మీరేమో విపిఆర్ ఫ్యాక్టరీ పెడుతున్నారు అంటున్నారు . కానీ విపిఆర్ లక్ష్మీ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 10000 టన్నులు చైనాకు ఎందుకు ఎగుమతి చేశారు. మరో కంపెనీ ఫిని క్వార్జ్ ద్వారా కూడా ఎగుమతి చేస్తున్నారు. బీద రవిచంద్ర ఇక్కడ ఫ్యాక్టరీ పెడుతున్నారు అంటుంటే విపిఆర్ మనుషులు ఏమో చైనా కి ఎగుమతి చేస్తున్నారు. మరి ఫ్యాక్టరీ ఇక్కడ పెడుతున్నారా చైనాలో పెడుతున్నారా బీద రవిచంద్ర చెప్పాలి. పద్మావతి మైనింగ్, సిద్ధి వినాయక మైనింగ్ కంపెనీలకు మీ ప్రభుత్వంలోనే డిఎంజి అనుమతులు రిజెక్ట్ చేశారు. ఈ రెండు మైన్లు కూడా 50 సంవత్సరాలు పూర్తి అయినవి. అంటే ఆ మైనింగ్ భూములు ఇప్పుడు ప్రభుత్వానికి సంబంధించినవి. గడువు పూర్తి అయిన మైన్ల లోనే వీరు మైనింగ్ చేస్తున్నారు. ఇది అక్రమ మైనింగ్ గా, సక్రమ మైనింగ్‌గా బీద రవిచంద్ర చెప్పాలి. కూటమి ప్రభుత్వం తెచ్చిన ఆంధ్రప్రదేశ్ మినరల్ పాలసీ 2025 ప్రకారం గడువు పూర్తయిన మైన్లలో స్టాక్ పాయింట్లు లో ఉన్న ఖనిజాన్ని ప్రభుత్వం ఆక్షన్ పద్ధతిలో టెండర్ పిలవాలి అని మీ ప్రభుత్వం ఇచ్చిన జీవోని మీ ఎంపి పాటించడం లేదు. సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ సంబంధించి నెల్లూరులో ఉన్న బీద రవిచంద్రకు అవగాహన లేనట్టుంది. మీరు అపాయింట్మెంట్ ఇస్తే నేనే వచ్చి అన్ని ఆధారాలు చూపిస్తాను. లేదా మీరు గాని మీ అధికారులు కానీ ఎవరు వచ్చినా మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని నేనే చూపిస్తాను. బీద రవిచంద్ర అక్కడ ఎటువంటి అక్రమ మైనింగ్ జరగలేదని చెప్తున్నారు. కానీ గద్వాల్ సాయి అనే వ్యక్తి నాది తెలంగాణ నేను నాలుగు హత్యలు చేశాను అని చెప్పుకుంటూ నంబర్ ప్లేట్ లేని కార్లో తిరుగుతున్నాడు. మైనింగ్ జరిగే ప్రాంతానికి కనీసం మీడియాను కూడా వెళ్లనివ్వకుండా చెక్ చేసి వెనక్కి పంపుతున్నారు. బీద రవిచంద్ర మాట మీద నమ్మకంతో మేము అక్రమ మైనింగ్ జరిగే ప్రాంతానికి వెళ్తాము. అక్కడ మాకు ఏం జరిగినా బీద రవిచంద్రది పూచి అని ఎస్పీకి మీడియా ముఖంగా విన్నవిస్తున్నానని పేర్కొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి దైవాంశ సంభూతుడేమీ కాదు ఇక్కడ జరుగుతున్న దానిపై ఆయన కచ్చితంగా సమాధానం చెప్పవలసి ఉంటుంది. సైదాపురం మండలంలో మైనింగ్ కార్మికులు ఉపాధి లేక అనేక కష్టనష్టాలు పడుతున్నారు. వారి ఉసురు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కి తగులుతుందన్నారు. రాజకీయ స్వార్థం కోసం పార్టీలు మారుతూ రాజకీయాన్ని తెల్ల రాయి వ్యాపారంగా మార్చుకొని కోట్లు సంపాదిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిందలు మాత్రం అనిల్ కుమార్‌యాదవ్ మీద వేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జంగం కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ ప్రసన్న, కార్పొరేటర్లు గుంజి జయలక్ష్మి, కామాక్షి దేవి, ఆర్ జెస్సి, ప్రమీల, సరిత, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com